ప్రజాశక్తి

శనివారం 29 జులై 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మెరుగైన గ్రానైట్ పాలసీ తీసుకొస్తాం

- నారా లోకేష్
- గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడిన వారి పొట్ట కొట్టిన జగన్
- గ్రానైట్ రంగం ప్రతినిధులతో ముఖాముఖి

మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన గ్రానైట్ పాలసీని తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడిన వారి పొట్టను జగన్ కొట్టాడనివిమర్శించారు. స్థానిక క్యాంపు సైట్ వద్ద శుక్రవారం గ్రానైట్ రంగ ప్రతినిధులతో నారా లోకేష్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రానైట్ రంగ ప్రతినిధులు మాట్లాడుతూ టిడిపి హయాంలో రూ.4 ఉన్న యూనిట్ విద్యుత్ ధర జగన్ పాలనలో రూ.7 కి పెరిగిపోయిందన్నారు. జగన్ విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని మోసం చేసాడన్నారు. 4 లక్షల మందికి ఉపాధి గా ఉన్న చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమను జగన్ నాశనం చేశాడని, వైసిపి పాలనలో 800 ఫ్యాక్టరీల్లో సగం మూతపడ్డాయన్నారు. గ్రానైట్ ఎక్స్ పోర్ట్ చెయ్యడానికి ఇబ్బంది పడు తున్నామని, కష్ణపట్నం పోర్టు అదానీ కి ఇచ్చి ఇతర కంపెనీల కంటైనర్లు రాకుండా చేయటంతో ఒక్కో కంపెనీ కి రూ.60 వేలు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. రాయల్టీ తగ్గిస్తానని హామీ ఇచ్చిన జగన్ ఇప్పుడు వంద శాతం పెంచి తమ పొట్ట కొట్టాడని, మైనింగ్ యాజమానుల పై విపరీతమైన ఫైన్లు వేసి వేధిస్తున్నారన్నారు. .గ్రానైట్ ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని జగన్ దెబ్బతీశాడని, ఓవర్ లోడ్ పేరుతో వేధిస్తున్నారన్నా రు. జరిమానాలు విపరీతంగా పెంచారని, రూ.2 వేలు ఉన్న ఓవర్ పెనాల్టీని జగన్ రూ.20 వేలు చేసాడన్నారు. టన్ను పై వెయ్యి ఉన్న పెనాల్టీ జగన్ రెండు వేలు చేసాడని, 400 లారీలు గతంలో తిరిగేవి ఇప్పుడు కేవలం 40 లారీలు తిరిగే పరిస్థితి వచ్చిందన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ దోపిడీదార్లు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందని, జగన్ పాలనలో అన్ని రంగాల ప్రజలు బాధితులేనని తెలిపారు. మైనింగ్ రంగం పై ఆధారపడిన వారు కూడా జగన్ బాధితులే అని, జగన్ పాలన లో జనం భయంతో బతుకుతున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ పై రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఆధారపడి ఉన్నారని, అలాంటి రంగాన్ని జగన్ దెబ్బకొట్టాడన్నారు. జగన్ మైనింగ్ కంపెనీ కోసం రాష్ట్రంలో ఉన్న ఇతర అన్ని మైనింగ్ యజమానులను వేధిస్తున్నారన్నారు. గ్రానైట్‌ను ఇండస్ట్రీ గుర్తించి రాయితీలు, ప్రోత్సాహకాలు టిడిపి ఇచ్చిందన్నారు. జగన్ గ్రానైట్ పరిశ్రమను మోసం చేసి సంక్షోభంలోకి నెట్టేశాడని, రాష్ట్రంలో జగన్ మైనింగ్ కంపెనీ తప్ప వేరే కంపెనీ ఉండకూడదనే ఉద్దేశంతో అందరినీ వేధిస్తున్నాడన్నారు. జీవో 42 తెచ్చి రాయల్టీని వంద శాతం పెంచాడని, జీవో 65 తెచ్చి డెడ్ రెంట్‌ను 10 రెట్లు పెంచాడని, సెక్యూరిటీ డిపాజిట్ 3 రెట్లు పెంచాడన్నారు. జీవో 90 తీసుకొచ్చి మైనింగ్ కంపల్సరీ పేరుతో ముందే పన్నులు వసూలు చేస్తున్నాడన్నారు. జీవో 13 తెచ్చి ఎస్టాబ్లిష్మెంట్ అండ్ ఆపరేషన్స్ ఫీజు భారీగా పెంచాడని, జీవో 63 తెచ్చి ప్రైవేట్ వ్యక్తులకు రాయల్టీ వసూలు చేసే హక్కు కల్పిస్తున్నాడన్నారు. జగన్ చీమకుర్తి వచ్చినప్పుడు అనేక హామీలు ఇచ్చాడని, రాయల్టీ, విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి మాట తప్పాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న మంచి పాలసీలు అధ్యయనం చేసి మెరుగైన పాలసీ అమలు చేస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనింగ్ రంగంపై జగన్ పెంచిన పన్నులన్ని తగ్గిస్తామన్నారు.ఎక్కువ మంది యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, జగన్ మైనింగ్ పరిశ్రమను దెబ్బతీస్తూ తీసుకొచ్చిన అన్ని జీవోలు రద్దు చేస్తామన్నారు. జగన్ హయాంలో మైనింగ్ యజమానులపై పెట్టిన అక్రమ కేసులు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎత్తివేస్తామన్నారు. ఓవర్ లోడ్ పెనాల్టీ, గ్రీన్ ట్యాక్స్, సర్వీస్ ఛార్జీలు విపరీతంగా పెంచాడన్నారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే జగన్ పెంచిన పన్నులు తగ్గించి ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని కాపాడ తామన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ పై పన్నులు తగ్గించి ధరలు తగ్గిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు వర్ల రామయ్య, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు, ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎన్.విజయ్‌కుమార్, గ్రానైట్ రంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్ దినేష్ కుమార్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఐఎఎస్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్‌ను ఆంధ్రప్రదేశ్ వడియరాజుల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గుంజి బుజ్జి ఆధ్వర్యంలో మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. మొక్కలు నాటడంతో పర్యావరణానికి, సమాజానికి జరిగే మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలను కూడా అధిగమించి మానవాళిని కాపాడుకోవచ్చునని తెలిపారు. కలెక్టర్ దినేష్ కుమార్ సంతోషించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సఫలీకతం చేసిన ఆంధ్రప్రదేశ్ వడ్డీరాజుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో డిఎం,హెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మితో మొక్క నాటించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు తన్నీరు గజేంద్ర, మద్దిపాడు మండలం అధ్యక్షులు వేముల సుబ్బారావు, కోశాధికారి తన్నీరు వీర సాయి, కష్టారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు మొక్కను బహూకరిస్తున్న గుంజి బుజ్జి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

కొత్తపట్నం : కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ స్టాండెంట్ టీం (ఎన్‌క్యూఎఎస్). శుక్రవారం తనిఖీ చేసింది. టీం మెంబర్లు డాక్టర్ ప్రియా వసంతకుమారి, డాక్టర్ సోమజిత్ చక్రవర్తి ఒపి విభాగం, జనరల్ అడ్మిషన్లు, ఫార్మసీ విభాగాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎన్‌క్యూఎఎస్ సిబ్బంది కష్ణ ప్రసాద్, మురళీకష్ణ, కొత్తపట్నం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వైష్ణవి ,డాక్టర్ హేమంత్ కుమార్, యుడిసి శరత్ కుమార్, సిహెచ్ఒ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్:234/2020

పోకూరి రవికుమార్ ...... వాది
వర్సెస్
ఆలపాటి వెంకటేశ్వర్లు ..... ప్రతివాది

నోటీసు

To
ఆలపాటి వెంకటేశ్వర్లు,తండ్రి శ్యామసుందర రావు, కేర్ ఆఫ్ తానికొండ హరిబాబు చౌదరి, ఫ్లాట్ నెంబర్ జి ఎఫ్ 1,వాసవి విల్లా, ఏనుగు చెట్టు దగ్గర, దక్షిణం బజార్, ఒంగోలు.

వాది తనకు ప్రతివాది నుండి రావలసిన బాకీకై పై దావా ఓ ఎస్ 234/2020వేసి ప్రతి వాదైనా ఆలపాటి వెంకటేశ్వర్లు కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనందున ఈ నోటీసు ద్వారా ప్రతివాదైన మీకు తెలియజేయునది ఏమనగా తేదీ 08.08.2023న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు గానీ మీ తరపున అడ్వకేట్ ద్వారా గాని హాజరై సమాధానం దాఖలు చేసుకొనవలెను లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు తేది 28.07.2023

ఇట్లు
పత్తిపాటి రామమూర్తి
వాది తరపు అడ్వకేట్,
ఒంగోలు.

ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
EA 143/22
OS 743/2003
E P 347/2013

దండు అనురాధ ....D.H.R
వర్సెస్
మహమ్మద్ నజీర్(డైడ్)వగైరాలు ...J.D.R's

నోటీసు

To
1) మహమ్మద్ మాబూరి W/o లేటు నజీర్
2) మహమ్మద్ జరీనా D/o లేటు నజీర్
3)మహమ్మద్ ఆబూ బకార్ S/o లేటు నజీర్
4)మహమ్మద్ షబ్బీర్ S/o లేటు నజీర్
5) మహమ్మద్ గుల్లు S/o లేటు నజీర్
6) మహమ్మద్ జబ్బీర్ S/o లేటు నజీర్

పై 1 నుండి 6 ల ,నివాసం, లంబాడి వీధి, డాక్టర్ సుబ్బారావు హాస్పిటల్ వెనుకలైను, ఒంగోలు.

పై నెంబరు EP లోని EA 143/22 లో ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను మీరు కావలెనని తీసుకొనక కాలయాపన చేయుచున్నారు కావున కోర్టు వారు పై EA 143/22 లో మీకు నోటీసు నిమిత్తం తేది 03.08.2023న వాయిదా వేసి ఉన్నారు అందువలన ఆరోజు ఉదయం 10.30గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు గాని మీ తరుపున ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును

వాయిదా తేదీ : 03.08.2023
// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
కోలా శివప్రసాద్
పిటిషన్ న్యాయవాది
ఒంగోలు
సెల్ : 9849240010

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.607/2021

జలపాటి వెంకటేశ్వర్లు చనిపోతే ఆయన వారసులు
1.జలపాటి వెంకటరమణయ్య
2.జలపాటి వెంకట చలపతి
3.జలపాటి శ్రీనివాసులు
4.జలపాటి విజయకుమార్ .... వాదులు
వర్సెస్
1.జలపాటి అంకయ్య మరియు 9 మంది
..... ప్రతివాదులు

ప్రతి వాదులు:
5వ ప్రతివాది అడ్రసు
దొడ్డ వాలేశ్వరరావు తండ్రి:సంజీవయ్య వయస్సు 60సం॥లు, హిందూ, ఆర్/ఓ.డోర్.నెం.6-117-4, చీమకుర్తి గ్రామం మరియు మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం రాగోరి ప్రతివాదులు అయిన మీపైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు 5వ ప్రతి వాది అయిన మీరు హాజరగుటకు వాయిదా తేది:30-08-2023 ఆరోజు ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మాణం చేయుదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతిన)

ఇట్లు
గిద్దలూరు నాగేళ్ళ అహల్య,
తేది:28-07-2023 బి.కాం,.బి.ఎల్
వాది తరపు అడ్వకేటు, గిద్దలూరు.
సెల్ నెం.7780620803

CHANGE OF NAME

I, MOHAMMED FIAZ(Old Name)
s/o. YUSUFF SAHEB
Resident of F.No:G-3, Swastic Sri Sai Krishna Residency, Dharavarithota, Ongole, Prakasam District, Andhra Pradesh.
I have changed my name from
MOHAMMED FIAZ to
SHAIK MOHAMMED FIAZ(New Name)
s/o.YUSUFF SAHEB
Hence forth i will be known as
SHAIK MOHAMMED FIAZ
will be applicable for all purpose

CHANGE OF NAME

I, MOHAMMED ARIEFA SULTHANA
w/o. MOHAMMED HABIBULLA KHAN(Old Name)
resident of D.No:12/911-3, Samatha Nagar, Kurnool Road,Ongole, Prakasam District,A.P.
I have changed my name from
MOHAMMED ARIEFA SULTHANA to
MAHAMMAD ARIFA SULTHANA
w/o.MOHAMMED HABIBULLA KHAN (New Name)
Hence forth i will be known as
MAHAMMAD ARIFA SULTHANA
will be applicable for all purpose

లింక్ డాక్యుమెంట్ పోయినది.

పాత గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సత్తెనపల్లి సబ్ రిజిస్టర్ ఇలాక మేడికొండూరు మండలంలోని, కొర్రపాడు గ్రామపంచాయతీ ఏరియాలోని, కొర్రపాడు గ్రామ డి. నెం.251-1ఎ లో నాకు గల 10 సెంట్ల భూమికి చెందిన లింక్ డాక్యుమెంటును తీసుకొని, ఈనెల 27వ తేదీ గురువారం మాస్వగ్రామమైన కోటపాడు నుండి ముప్పవరం మోటార్ సైకిల్ పై వెళుతుండగా పోయినది. దయచేసి దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

యర్రం గోపాలరెడ్డి.
కోటపాడు(గ్రామం).
జె. పంగులూరు (మండలం).
బాపట్ల (జిల్లా)
సెల్. 9705925601.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
Tr .OP 10/2023

పల్లపాటి వెంగమ్మ వగైరా .... పిటీషనర్లు
వర్సెస్
కొలిపాకుల బాల వెంకట తానాజీ (డైడ్) వగైరాలు .... రెస్పాండెంట్లు

నోటీసు

To
R6) ఊడిగ శ్రీనివాసులు తండ్రి చిన్న వెంకటయ్య ఇంటి నెంబర్ 8-329, సుభాష్ రోడ్డు కనిగిరి
R10) జొన్నలగడ్డ స్వర్ణలక్ష్మి, భర్త, సత్యనారాయణ, ఇంటి నెంబర్ 9/605, ఇందిరా కాలనీ, కనిగిరి.

దివంగత పల్లపాటి మాలకొండయ్య, రెస్పాండెంట్ల పై దావా ఓ ఎస్ 129/2012 ను,తగిన పరిహారమునకై,దాఖలు చేయగా 22 మరియు 23 రెస్పాండెంట్లైన సానికొమ్ము రామసుబ్బారెడ్డి మరియు దేవి రెడ్డి భాగ్యమ్మలు సదరు పల్లపాటి మాల కొండయ్యను 6 వ ప్రతివాదిగా చూపుచూ ప్రతి దావా ఓ యస్ 99/2013 నుదాఖలు చేయగా ఆ దావాలు వేరువేరు కోర్టులలో నిల్వ లో ఉన్నవి సదరు పల్లపాటి మాలకొండయ్య మరణించినందున అతని వారసులైన పిటిషనర్లు ఓఎస్ 129/2012 ని 7 వఅదనపు జిల్లా జడ్జి వారి కోర్టు నుండి ఓ ఎస్ 99/ 2013 యున్న 2 వ అదనపు జిల్లా జడ్జి కోర్టు కు బదిలీ చేయమని కోరుచూ పై టీఆర్.ఓపి 10/2023ని దాఖలు చేయగా ఓ ఎస్ నెంబర్ 129/2012 లో 6వ మరియు 10వ ప్రతి వాదులైన మీరు నోటీసు తీసికొననందున, ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా తేది 09.08.2023 న ఉదయం 10. గంటల 30 నిమిషాలకు మీరు గానీ మీ తరపున అడ్వకేట్ గారు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోనగలరు లెని యెడల మీ పరోక్షంలో విచారణ జరిపి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది 09.08.2023
ఒంగోలు
తేది : 28.07.2023

ఇట్లు
పత్తిపాటి రామమూర్తి
పిటిషనర్ల తరపు
అడ్వకేట్,ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇపి. 102/2022
ఇన్
ఎఆర్‌సి నెం.125/2019

M/S.మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్,
శ్రీ కె.నాగేశ్వరరావు .... డిహెచ్ఆర్
వర్సెస్
డి.వెంకటకృష్ణ మరియు ఇతరులు ..... జెడిఆర్స్
టు,
రావూరి కాశీరంగ జనార్ధనరావు
తండ్రి: సోమయ్య, వయస్సు: 50సం॥లు, కంట్రాక్టర్ ఇంటి నెం.19-63, రామాలయవీధి, కంభం
కంభం పోస్టు& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలో నిన్ను అరెస్ట్ చేయుంచగోరి డిహెచ్ఆర్ అమలు అర్జీ దాఖలు చేసుకొనియున్నాడు. సదరు అమలు అర్జీలో మీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడలనీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:11-08-2023న ఉదయం 10:30ని॥లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకొనవలెయును. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడుని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు
తేది: 28-07-2023

శ్రీ పురాణం సుబ్రమణ్యం
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
వాది పరం అడ్వకేట్స్
గిద్దలూరు.
సెల్ నెం.9866882586

కోర్టు వారి నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, అద్దంకి వారి కోర్టులో
I.A. NO 04/2021
IN
O.S NO.71/2017

బిట్వీన్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (A.D.B) అద్దంకి బ్రాంచ్ తరఫున మేనేజర్ గారు .... పిటిషనర్/వాది
మరియు
మునగాల రఘురామిరెడ్డి .... రెస్పాండెంట్/ప్రతివాది
టు,
రెస్పాండెంట్ /ప్రతివాది : మునగాల రఘురామిరెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి, పమిడిపాడు శివారు కృష్ణరాజువారి పాలెం గ్రామం (రెడ్డిపాలెం), కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా .

రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీపై పిటిషనరు /వాది అయినా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(A.D.B)అద్దంకి బ్రాంచి వారు, మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి,అద్దంకి వారి కోర్టులో,ఓ.ఎస్ నెంబర్ 71/2017 దావాలో ఐఏ నెంబర్ 04/2021 (అండర్ ఆర్డర్ 34 రూల్ 4 అండ్ 10 ఆఫ్ సిపిసి) లో, రెస్పాండెంట్ అయిన మీకుఅనేక పర్యాయ ములు నోటీసులు పంపించిన తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్సు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. కావున తేది 21.08.2023 న ఉదయం గం.10.30ని.లకు మీరు స్వయంగా గాని లేక మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని హైకోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోనవలయును. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది : 21.08.2023
అద్దంకి ఇట్లు
తేది : 27.7.2023 నాదెండ్ల దశరథ రామయ్య,
వాదితరపు అడ్వకేట్, అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ 182/2019

బొగ్గెం యల్లమ్మ .... వాది
వర్సెస్
షేక్.జుబేదా .....ప్రతివాది

ప్రతివాది అడ్రసు:
షేక్.జుబేదా భర్త ముక్తుమ్‌సాహెబ్
వయస్సు :55సం॥లు, గృహిణి, ముస్లిం,
ఆర్/ఓ.శిలంవీధి, కంభం గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా బాకీ రాగోరి ప్రతివాది అయిన మీపైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు మీరు హాజరగుటకు వాయిదా తేది:04.08.2023. ఆరోజు ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మాణం చేయుదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతిన)

ఇట్లు
గిద్దలూరు భూపని వెంకటేశ్వర్‌రావు
తేది:28-07-2023 ఎం.ఎ.బి.ఎల్
వాది తరపు అడ్వకేటు, గిద్దలూరు.
సెల్ నెం.9866008671

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 562/2022

బ్యాంక్ ఆఫ్ బరోడా (విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట
.... వాది
వర్సెస్
షేక్.రజియాబి వగైరాలు .... ప్రతివాది
టు,
1వ ప్రతివాది
షేక్.రజియాబి భర్త: షేక్.మాషుక్ రబ్బాని
45సం॥లు, ముస్లిం, డోర్.నెం.7-106ఎ
కందులాపురం గ్రామం, కంభం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు ఉన్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:04-08-2023న ఉదయం 10:30ని॥లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకోవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడుని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు
తేది: 28-07-2023

శ్రీ పురాణం సుబ్రమణ్యం
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
వాది పరం అడ్వకేట్స్
గిద్దలూరు.
సెల్ నెం.9866882586

PODILI NAGARAPANCHAYAT

e-procurement Tender Notice Ros.No.115/2021/E1-2.D: 28.07.2023
NIT.No. 64/2023-24/PNP & 07/2023-24/PNP (TWO Works).
General fands-Rs: 8.20 Lakhs

Further Details can be seen at "e-procurement Marketplace in www.apepocurement.gov.in officer inviting hids Commissioner- Podili Nagara Panchayat-Prakasam (Dt), Andhra Pradesh.
Ph No:9494881376

Sd/- XXXXXXXXXXXXX
Commissioner
Podili Nagara Panchayat

లోకేష్ పాదయాత్రకు ఎమ్మెల్యే ఏర్పాట్లు

నారా లోకేష్ విడిది చేసే ప్రాంతాన్ని నాయకులతో పరిశీలిస్తున్న శాసనసభ్యులు రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే యువ గళం పాదయాత్రను విజయ వంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలు, ప్రజలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక నాగులపాడు రోడ్‌లోని కళ్యాణ మండపంలో శుక్రవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించి లోకేష్ యువగళం పాదయాత్రలో చేపట్టవలసిన కార్యక్రమాలు చర్చించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకేష్ యువ గళం పాదయాత్ర ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు నియోజకవర్గ పరిధి తిమ్మన్నపాలెం వస్తుందని, లోకేష్‌కు నియోజకవర్గం తరపున పెద్ద మొత్తంలో 6 వేల మంది మహిళలతో ఘన స్వాగతం పలికి, నియోజకవర్గంలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అక్కడ నుంచి తిమ్మన్న పాలెం, మేదరమెట్ల, ఫైలాన్ మీదుగా బొద్దువానిపాలెం, అద్దంకి లోకేష్ బస చేసే ప్రాంగణం వరకు పాదయాత్రకు జరుగుతుందని తెలిపారు. 30వ తేదీ ఆదివారం సాయంత్రం మరలా విడిది బస ప్రాంగణం నుంచి పాత బస్టాండ్ పొట్టి శ్రీ రాములు విగ్రహం వద్ద 50 వేల మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అనంతరం తిమ్మాయపాలెం నుంచి దర్శి నియోజకవర్గంలోకి వెళుతుందని తెలిపారు. కావున ఈ పాదయాత్రలో నియోజకవర్గ టిడిపి 5 మండలాల అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు జరిగింది ఒకెత్తు అయితే రేపు అద్దంకిలో జరిగే పాదయాత్ర ఒకెత్తు అని అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు 50 వేల మంది హాజరవుతున్నారంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం లోకేష్ విడిది చేసే ప్రాంగణాన్ని పరిశీలించి నాయకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ నాగినేని రామకృష్ణ, పట్టణ, టిడిపి మండల అధ్యక్షులు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, కె నాగేశ్వరరావు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెంట్యాల రామాంజనేయులు, కాకాని అశోక్, కుందారపు రామారావు, కరి పరమేష్, దామా సురేంద్ర, లహరి, పునాటి విక్రమ్, మానం మురళీ మోహన్‌దాస్, గాస్ రవి, గోరంట్ల లక్ష్మణదాస్, నర్రా వీరయ్య, చాగంటి రాజేందర్, పరిటాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: రాష్ట్రంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర చేపట్టిన తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడైన నారా లోకేష్‌బాబు శనివారం మూడు గంటలకు అద్దంకి నియోజకవర్గంలో ప్రవేశిస్తున్నారు కాబట్టి ఎక్కువ ప్రజలను సమీకరించి లోకేష్ బాబును ఘనంగా స్వాగతించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండల టిడిపి నాయకులతో ఆయన శుక్రవారం చర్చించారు. లోకేష్‌బాబు ప్రవేశించే స్థలాన్ని పర్యవేక్షించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులను కోరారు. ఎటువంటి ఆటంకం లేకుండా పాదయాత్ర జరగటానికి తగు సూచనలను చేశారు. తిమ్మన్నపాలెం, మేదరమెట్లలో లోకేష్‌బాబు నడిచే ప్రదేశాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, చెన్నుపాటి హరిబాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, కర్నాటి పూర్ణచంద్రరావు, మన్నే ప్రసాద్, నేరెళ్ల శేషయ్య, వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లి ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై ముఖ్య మంత్రి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత వారం రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నందున ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, సిపిఓ భరత్ కుమార్, డిపిఓ రాంబాబు, డిఎంహెచ్ఓ విజయమ్మ, ఆర్‌బిఎస్ఇ శ్రీనివాస్, ఎజెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, డిఎస్ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'నా మట్టి-నా దేశం' ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో నామట్టి నాదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో నా మట్టి-నా దేశం కార్యక్రమం అమలుపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నామట్టి నాదేశం కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, మున్సిపాలిటీల్లో 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రతి రోజూ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, సిపిఓ భరత్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిలో జారిపడి వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి-వేటపాలెం

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ఓ వృద్ధురాలికి ప్రాణం మీదకు తెచ్చిపెట్టింది. మురుగునీటిలో నడుస్తూ కాలుజారి కింద పడడంతో తుంటి ఎముక విరిగింది. ఈ ఘటన మండల పరిధిలోని వేటపాలెం గ్రామపంచాయతీ నాయనపల్లి పోలేరమ్మ గుడి వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర జరిగింది. వివరాల్లోకి వెళితే.. స్థానికురాలైన వై వనజాక్షి 72 ఏళ్ల వృద్ధురాలు. ఇంటి నుంచి బజారుకు వెళ్లే క్రమంలో ఇంటి వద్ద రోడ్డుమీద నిలిచి ఉన్న వర్షపు నీళ్లలో గుండా నడిచే క్రమంలో జారి పడింది. దీంతో ఆమె తుంటి ఎముక విరిగి పైకి లేవలేకపోయింది. స్థానికులు గుర్తించి ఆమెను పైకి లేపి సపర్యలు చేసి చీరాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు ఆమెకు తుంటి ఎముక విరిగినట్లు నిర్ధారించారు. ఆపరేషన్‌కు దాదాపు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం వలనే ఈ దుస్థితి ఏర్పడిందని వృద్ధురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా వారాల తరబడి రోడ్డుపైనే నీళ్లు నిలిచిపోయి మురికి గుంటలాగా తయారవుతోందని వారు వాపోయారు. ఈ సమస్య గురించి పలుమార్లు పంచాయతీ అధికారులకు, మండల అధికారులకు నివేదించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఈ దుస్థితి గురించి ప్రజాశక్తి దినపత్రిక 'వేటపాలెంలో పడకేసిన పారిశుధ్యం-పట్టించుకోని పంచాయతీ అధికారులు' శీర్షికన ఈ నెల 16వ తారీఖున కథనం ప్రచురించింది. అయినా అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హం. వృద్ధురాలికి సంబంధించిన అధికారులు న్యాయం చేసి ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు సమస్యను గుర్తించి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్యుల నిర్లక్ష్యానికి పరిహారం చెల్లించాల్సిందే..

జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వైద్యుల నిర్లక్ష్య వైఖరికి పరిహారం చెల్లించాలని ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ దగ్గొపూడి శ్రీదేవి తీర్పునిచ్చారు. టంగుటూరు గ్రామానికి చెందిన గోను సుబ్బారావు కుమారుడైన ధీరజ్ యాదవ్ ప్రమాదవశాత్తు డాబా నుంచి కింద పడగా చేతికి దెబ్బలు తగిలాయి. దీంతో గ్రామంలోని మాధురి నర్సింగ్ హోంకు తగిన చికిత్స కోసం వెళ్లగా వైద్యుని నిర్లక్ష్య వైఖరి ఫలితంగా 9 సంవత్సరాల బాలుడు కుడి చేతిని కోల్పోయినట్లు తెలిపారు. దీంతో ఫిర్యాదుదారుడు ప్రకాశం జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. కేసు పూర్వాపరాలు విచారించిన తరువాత ఫిర్యాదుదారునికి అనుకూలంగా, హాస్పిటల్ యాజమాన్యం, బీమా కంపెనీ సంయుక్తంగా రూ.50 లక్షల పరిహారం, ఫిర్యాదు దారుడు మనోవేదనకు రూ.10 లక్షలు, కోర్టు ఖర్చులకు రూ.25 వేలు ఇవ్వాలని తీర్పు చెప్పారు. ఇందులో కమిషన్ సభ్యులు వై సుందరరావు, డాక్టర్ ఎస్ఎ సమీరా పాల్గొన్నారు.

తండ్రి అదృశ్యంపై కుమారుడి ఫిర్యాదు

ప్రజాశక్తి-అద్దంకి

తండ్రి మిస్సింగ్ అయినట్లు కుమారుడు ఫిర్యాదు మేరకు విజయవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మిస్సింగ్ కేసుపై విజయవాడ పోలీసు బందం బల్లికురవ మండలం కొనిదన గ్రామానికి వచ్చి దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఆ వ్యక్తి నుంచి సమాచారం సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బల్లికురవ మండలం కొనిదెన గ్రామానికి చెందిన రాయసం ఆదిశేషు విరల్ బాబు ఉద్యోగ రీత్యా రాజమండ్రిలోని తిరుమల విద్యా సంస్థల్లో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. అయితే గ్రామంలో తన పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమి ఉన్నది. ఆ భూమి విషయంలో గ్రామంలోని మరో వ్యక్తితో ఆస్తి(పొలం) తగువులు ఉండి చివరికి కోర్టుకు ఎక్కి కేసులు పెట్టుకున్నారు. ఆ విషయంలో అద్దంకి కోర్టులో వాయిదా ఉన్నది. ఆ కేసులో మధ్య వర్తిత్వంతో రాజీ చేసుకుందామని, మాట్లాడదామని అవతలి వర్గం వారు తెలియజేశారని ఇంటిలో చెప్పి అద్దంకి వచ్చిన తండ్రి ఇంతవరకు ఇంటికి రాకపోయేసరికి తెలిసిన వారిని, బంధువులు, స్నేహితుల ద్వారా ఆరా తీసినా ప్రయోజనం లేక విజయవాడలోని పోలీస్ స్టేషన్‌లో కుమారుడు మణికంఠ రామకృష్ణ ఫిర్యాదు చేశారు. రామకృష్ణ ఫిర్యాదు మేరకు అద్దంకి పోలీసుల సాయంతో విచారణ జరుపుతున్న నేపథ్యంలో అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్న నేపథ్యంలో మండలంలోని బొమ్మనంపాడు గ్రామ సమీపంలోని పొలాల్లో అదృశ్యమైనట్లు వెల్లడించారు.

డ్వాక్రా మహిళలకు పెరటి విత్తనాలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు: భట్టిప్రోలు మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం డ్వాక్రా మహిళలకు పెరటి విత్తనాలు మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి చేతుల మీదుగా అందజేశారు. ఆకు కూరలు, కూరగాయ విత్తనాలు ప్యాకెట్ సుమారు 65 రూపాయలు ఉండగా మహిళలకు ఉచితంగా అందజేసినట్లు ఏపిఎం శ్రీమన్నారాయణ తెలిపారు. ఉచితంగా అందించిన విధానాలను సద్వినియోగం చేసుకోవాలని పిచ్చయ్య శాస్త్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు కర్రా స్వరాజ్యలక్ష్మి, ఈఓపిఆర్‌డి ఊహారాణి, సిసిలు, సిబ్బంది ఉన్నారు.

వృద్ధురాలి మెడలోని గొలుసు అపహరణ

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని మల్లవరప్పాడు గ్రామపంచాయతీ శివపురం గ్రామానికి చెందిన వృద్ధురాలి మెడలోని చైన్‌ను దుండగుడు లాక్కెళ్లిన సంఘటన శుక్రవారం శివపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఎలికా చెంచమ్మ అనే వృద్ధురాలు తన నివాసం సమీపంలోని షెడ్డు వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి చెంచమ్మతో దేవర కొలుపులకు అందరూ సముద్రం వద్దకు వెళ్లారు.. నీవు వెళ్లలేదా అని అడిగాడు. సమాధానం చెప్పే లోపుగానే చెంచమ్మ మెడలోని బంగారు చైన్ ను లాక్కొని వెళ్లిపోయాడు. సమీపంలోనే ఉన్న చెంచమ్మ కుమారుడు ఎలికా నాగేశ్వరరావు వెంబడించే లోగానే అక్కడి నుంచి దుండగుడు బైక్‌పై వేగంగా వెళ్లిపోయినట్లు తెలిపారు. 30 గ్రాముల పైగానే ఉన్న బంగారు చైన్ విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని బాధితురాలు చెంచమ్మ వాపోయింది. సమాచారం అందుకున్న టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా సిబ్బందితో గ్రామానికి వెళ్లి విచారించారు. చెంచమ్మ కుమారుడు ఎలికా నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు టంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ వెంట సిబ్బంది దండేల రవికుమార్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసులను విచారించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని మూడు ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు కాగా వాటిని కనిగిరి డిఎస్‌పి రామరాజు శుక్రవారం విచారించారు. మిట్టపాలెం, మూగచింతల, కొండపి-2 సచివాలయంలో వివిధ సంఘటనల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా ఆయా కేసులలోని ఫిర్యాదుదారులను విచారించారు. మిట్టపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అశోక్‌బాబు వర్గీయులు ఓ విలేకరిపై దాడిచేశారు. కాని దాడి చేసిన విలేకరి పైనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కాగా ఆ కేసుపై విచారించారు. కొండపి-2 సచివాలయంలో సచివాలయం ఉద్యోగి వాలంటీర్‌పై చేసిన ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదు అయింది. అలాగే మూగచింతల లో కూడా భూ వివాదంలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినందున వాటిపై డిఎస్‌పి విచారణ చేసి వివరాలు సేకరించారు. ఈయన వెంట కొండపి సర్కిల్ సిఐ వై పాండురంగారావు, ఎస్ఐ వైవి రమణయ్య ఉన్నారు.

షార్టు సర్క్యూట్‌తో గృహం దగ్ధం

ప్రజాశక్తి-మేదరమెట్ల

శుక్రవారం మండలంలోని మేదరమెట్ల గ్రామంలో గాంధీనగర్ మూడో లైన్‌లో పాలడుగు చైతన్య యొక్క ఇల్లు టీవీ విద్యుత్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఇంటిలో ఉన్న వస్తువులన్నీ కాలిపోయాయి. ఆస్తి నష్టం సుమారు లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేశారు. కూలి పనులకు పోయి జీవనం సాగిస్తున్న చైతన్య లబోదిబోమంటోంది. అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను ఆర్పారు.

సజ్జా చంద్రమౌళి సేవలు శ్లాఘనీయం

ప్రజాశక్తి-వేటపాలెం

డాక్టర్ సజ్జ చంద్రమౌళి సేవలు స్లాగనీయమైనవని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం స్థానిక దేశాయిపేట కళ్యాణ మండపంలో డాక్టర్ చంద్రమౌళి 17వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చంద్రమౌళి వైద్య రంగంలో రాజకీయ రంగంలో సేవా రంగంలో రాణించిన ఘనత గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్రబాబు, డాక్టర్ హేమలత, సత్రం మల్లేశ్వరరావు, దామర శ్రీకృష్ణ, బీరకాయ సురేంద్ర, మాజీ జడ్పిటిసి పృథ్వీ చాందిని, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి, కలుసం నాగమాంబ, గొరతుని రామారావు, రామన్నపేట మాజీ సర్పంచ్ బట్ట అనంతలక్ష్మి పాల్గొన్నారు.

బడి.. మార్కెట్.. మధ్యలో మద్యం షాపు

- నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాట్లు
- ఎక్సైజ్ ఎస్ఐ చొరవతో దుకాణం ఏర్పాట్లు
- కూరగాయల మార్కెట్, కిరాణా షాపుల వద్ద నిత్యం మహిళలు
- ఎక్సైజ్ అధికారుల తీరుపై పలువురి అసహనం

ప్రభుత్వ మద్యం దుకాణం కోసం సిద్ధం చేస్తున్న భవనం

ప్రజాశక్తి-చీరాల

అది నిత్యం మహిళలతో రద్దీగా ఉండే ప్రాంతం.. ఓవైపు కస్తూరిబా గాంధీ బాలికల హైస్కూల్ మరోవైపు నెహ్రూ కూరగాయల మార్కెట్.. ఆ వెంటే కిరాణా షాపులు బంగారు దుకాణాలతో విద్యార్థినులు, మహిళలతో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. అలాంటి ప్రభుత్వ అధికారులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాన్ని స్థానికులతో పాటు మహిళలు, విద్యార్థినుల తల్లిదండ్రులు అందరూ ప్రభుత్వ తీరును దుయ్యబడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. చీరాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న నెహ్రూ కూరగాయల మార్కెట్ నుంచి తెల్ల గాంధీ రోడ్డు, పచారీ దుకాణాలు అధికంగా ఉంటాయి. నిత్యం మహిళలు కూరగాయలు కొనుగోలు చేస్తూ ఆ వెంటే ఉన్న పచారీ షాపులో సరుకులు తీసుకువెళుతుంటారు. అంతేకాకుండా పాపాయిపాలెం, రోశయ్య కాలనీ, సంపత్ నగర్ కాలనీ, రామాపురం వంటి ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థినులు చీరాలలోని హైస్కూల్ రాకపోకలు సాగిస్తుంటారు. అయితే వీరందరూ కూరగాయల మార్కెట్ సమీపంలో ఆటో, బస్సు ఎక్కుతుంటారు. ఈ ప్రాంతంలోనే ప్రభుత్వ మద్యం దుకాణాన్ని ఆగస్టు నుంచి ప్రారంభించబోతున్నట్లు తెలుసుకున్న ఆ ప్రాంతవాసులు అందరూ ఎక్సైజ్ శాఖ అధికారుల తీరును వ్యతిరేకిస్తున్నారు. తమ పిల్లల పాఠశాలలకు వెళ్లేందుకు తిరిగి ఇళ్లకు చేరుకునేందుకు ఆటోల కోసం అక్కడికి చేరుకుంటారని అదికాక మహిళలందరూ ఇదే ప్రాంతంలో ఇప్పుడు రకాల కొనుగోలుపై ఇదే ప్రాంతంలో తిరుగుతుంటారు అని, ఇలాంటి చోట్ల ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేయటం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధికారుల తీరుపై స్థానికులు సైతం జిల్లా ఉన్నతి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మద్యాన్ని అరికడతామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వాలు తిరిగి జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలో తిరిగే మహిళలపై, విద్యార్థినులపై లైంగిక వేధింపులు అధికం అవుతాయని, అదే పరిస్థితులు ఎదురైతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణం నూతనంగా ఏర్పాటు చేయాలంటే క్షేత్రస్థాయిలో నిబంధనలు ఉండగా వాటన్నింటిని పక్కనపెట్టడం సమంజసం కాదని అంటున్నారు. ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న ఓ ఎస్ఐకి నూతన షాపు నిర్వాహకుడు బంధువు కావటంతో షాపునకు ప్రభుత్వ అనుమతులు వచ్చేలా తనదైన శైలిలో మరెవరు పోటీకి రాకుండా పావులు కదిపి ఆగస్టు1న మద్యం దుకాణ నిర్మాణ ప్రారంభోత్సవానికి పూనుకున్నట్లు తెలిసింది. షాపు అనుమతుల విషయంలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అసలు వాస్తవాలను వెలుగులోకి తీయాలని కోరుతున్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే నూతన మద్యం దుకాణం ఏర్పాట్లను తొలగించి జనసంచారం లేని ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న కూరగాయల మార్కెట్ రోడ్డుకు కూత వేటు దూరంలో ప్రభుత్వ కస్తూరిబా బాలికల హైస్కూల్ ఉంది. అని ఇలాంటి ప్రాంతాన్ని మందుబాబులకు అడ్డాగా కాకుండా ఉండేలా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ప్రభుత్వ అధికారులు చర్చించి ప్రభుత్వ మద్యం దుకాణాలను వేరే ప్రాంతంలో ఏర్పాటు చేసుకునేలా చేసి తమ సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంత వాసులతోపాటు విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విచారించి చర్యలు చేపడతాం: ఐఎంఎల్ డిపో మేనేజర్ హనుమంతరావు

కూరగాయల మార్కెట్ సమీపంలో ప్రభుత్వ మద్యం ఏర్పాటు చేస్తున్న మాట వాస్తవమేనని, అయితే అక్కడ ఉన్న కస్తూరిబా బాలికల హైస్కూల్‌కు 100 మీటర్లు పైబడి ఉందని అలాకాకుండా 100 మీటర్లు లోపు ఉంటే అనుమతి కుదరదని అన్నారు. అయితే కూరగాయల మార్కెట్, ఇతర దుకాణాలతో నిత్యం ఆ ప్రాంతం మహిళలతో రద్దీగానే ఉంటుందని, అయినప్పటికీ తాము పూర్తిగా విచారించి పూర్తి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

మహిళా మార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కరణం బలరాం

ప్రజాశక్తి-చీరాల

మహిళ మార్ట్‌లో నిత్యావసర వస్తువులు అన్ని అందుబాటులో ఉంటూ నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు చేయూత మహిళా మార్ట్‌లో లభిస్తాయని స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని ఈపురుపాలెం వంతెన వద్ద మహిళా మార్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల చేత నిర్వహించే ఈ మార్టులో అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, సెర్ప్ సిఈఓ ఇంతియాజ్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు, ఆర్‌డీఓ సరోజిని, ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత, ఎంపీడీఓ నేతాజీ, తహశీల్దార్ ప్రభాకరరావు, వెలుగు ఏపీఎం సుబ్బారావు, అధికారులు, సిబ్బంది, వైసిపి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకూ..'లో రూ.2.55 కోట్ల నిధులతో అభివృద్ధి

మరో రూ.2 కోట్ల సొంత నిధులతో బోర్లు, మంచినీటి పథకాల ఏర్పాటు ● 20 వేల కుటుంబాలను కలిశాం: మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

'గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ, సిమెంట్ లింకు రోడ్లు, విద్యుత్ లైన్లు, విద్యుత్ దీపాలు, మంచినీటి సమస్య తదితర సమస్యలను గుర్తించాం. రూ.2.55 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారు. పనులు కూడా పూర్తి చేయించారు. ఈపాటికే రూ.1.80 కోట్ల బిల్లులు కూడా కాంట్రాక్టర్లకు వచ్చాయి. ఇవన్నీ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన నిధుల ద్వారా చేసినవి' అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి.. వంద రోజులు అవుతున్న సందర్భంగా మంత్రి సురేష్ 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మొత్తం 86 సచివాలయాలు ఉంటే 46 సచివాలయాల పరిధిలో పూర్తి చేశామన్నారు. 12 వేల కుటుంబాల ప్రజలతో ఆయన ప్రత్యక్షంగా కలిసి వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పథకాలు అందని వారిని గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో నిర్వహిస్తూనే అధికారులతో కలిసి ఆయా గ్రామాల్లో తిరుగుతూ అక్కడి సమస్యలను తెలుసుకొని అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రభుత్వ పరంగా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, నాడు-నేడు ప్రాథమిక పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ఇలా.. ఎన్నింటినో పూర్తి చేసి వాటిని ప్రారంభించినట్లు తెలిపారు.

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సురేష్

సొంత నిధులతో బోరు వేయిస్తున్న మంత్రి సురేష్

రూ.రెండు కోట్ల సొంత నిధులతో..

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లిన సందర్భంలో చాలాచోట్ల మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరితే యుద్ధ ప్రాతిపదికన సొంత నిధులతో ఒక్కో బోరుకు రూ.మూడు లక్షలు చొప్పున రూ.కోటి వ్యయంతో 34 బోర్లు వేయించినట్లు మంత్రి తెలిపారు. 15 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.8 వేల వ్యయంతో కుట్టు మిషన్లు సొంత నిధులతో పంపిణీ చేసినట్లు చెప్పారు. పాలుట్ల గిరిజన గూడెంలో గిరిజనులు మరుగుదొడ్లు నిర్మించాలని కోరడంతో ఒక్కో మరుగుదొడ్డి రూ.50 వేలు వ్యయంతో 150 మరుగుదొడ్లను సొంత నిధులతో నిర్మించామన్నారు. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని పొన్నలబైలు పాఠశాల అభివృద్ధి కోసం టైల్స్, రేకులు ఇతర అభివృద్ధి పనులు సొంత నిధులతో చేపట్టామన్నారు.

కన్నతల్లిలాంటి వైపాలెంను మరువను

తనకు రాజకీయ బిక్ష పెట్టిన కన్న తల్లిలాంటి యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని ఎప్పుడూ మరువనని మంత్రి సురేష్ చెప్పారు. తాను రాష్ట్ర మంత్రి అయినప్పటికీ నియోజకవర్గంపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నానన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో శాశ్వతమైన అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వెలుగొండ పనులు వేగంగా జరుగుతున్నాయని, చెప్పిన గడువుకు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. టి-5 కాలువను, వరికెపూడిసెల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తానన్నారు. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తానన్నారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

యువగళం పాదయాత్రకు ఆహ్వానం పలుకుతున్న యువత, మహిళలు

యువగళానికి మహిళల స్వాగతం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం సాయంత్రం జరుగుతున్న లోకేష్ యువగళం పాదయాత్ర, పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగే భారీ బహిరంగ సభ జరుగుతున్న సందర్భంగా పట్టణ టిడిపి సీనియర్ నాయకులు, అద్దంకి మేజర్ పంచాయతీ 4వ వార్డు మాజీ మెంబర్ రాంశెట్టి రవి ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని 5వ వార్డు పరిధిలోని ఎస్‌బిఐ రోడ్, సాయి నగర్‌లలో శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ మహిళలను కలుస్తూ టిడిపి యువగళం పాదయాత్ర ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ బి వెంకటేశ్వర్లు

సమగ్ర భూ సర్వేపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-చెరుకుపల్లి

సమగ్ర భూ సర్వే ద్వారా భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని మండల పరిషత్ ఉపాధ్యక్షులు పైన రంగారెడ్డి అన్నారు. సమగ్ర భూ సర్వే పై పొన్నపల్లి సచివాలయంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు పైనం రంగారెడ్డి అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో తహశీల్దారు మాట్లాడుతూ జూలై 31వ తేదీ నుంచి పొన్నపల్లి గ్రామంలో భూముల హద్దులు గుర్తించి హద్దు రాళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల సర్వేయర్ రామచంద్రరావు రైతులకు భూముల హద్దుల గురించిన అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకిరామయ్య, నాయకులు డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీదేవి

ప్రజాశక్తి-చీరాల

పౌష్టిక ఆహారంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని విద్యార్థులు అందరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష్య కార్యదర్శులు శ్రీదేవి పి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులు తమ గ్రామాన్ని దత్తతకు తీసుకొని గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి వైద్య అవసరాలు ఉన్నా ఐఎంఏ అండగా ఉంటుందని అన్నారు. మెడికల్ క్యాంపులో సుమారు 160 మంది పాల్గొనగా వైద్యులు వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ భవానీ ప్రసాద్, వైద్యులు డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ జి కృష్ణ చైతన్య, డాక్టర్ అపర్ణ, గుత్తి శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, శేఖర్ వెంకట శేషయ్య, ఎన్ సురేష్ పలువురు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మారణహోమాన్ని అరికట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి- సంతనూతలపాడు

మణిపూర్‌లో గత మూడు నెలలుగా కొనసాగుతున్న మారణహోమాన్ని అరికట్టి, శాంతియుత వాతావరణం నెలకొల్పాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో హింసను అరికట్టాలని కోరుతూ స్థానిక బస్టాండ్ సెంటర్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. హింసకాండను అరికట్టి తక్షణమే ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో గత మూడు నెలలుగా అగ్నిగుండంగా మారితే ప్రధానమంత్రి మోడీ ఇన్ని రోజులు తెలియనట్లు నటించాడన్నారు. గిరిజనులు నివసించే ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను కాజేసేందుకు కార్పొరేట్ శక్తులు, మతోన్మాదులు కలిసి గిరిజనులను వారి నివాస ప్రాంతాలకు దూరం చేసే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికార దాహంతో నరమేధం సృష్టిస్తుందన్నారు. మూడు నెలల కాలంలో 164 మంది చనిపోయారని, 300కు పైగా చర్చిలు నేలమట్టమయ్యాయని ప్రభుత్వ అధికారిక లెక్కలే చెబుతున్నాయని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మణిపూర్ ఘటనల పట్ల దేశమంతా నిరసన వ్యక్తం చేస్తుంటే మన రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపి ప్రతి అంశాన్ని మతం కోణంలో చూడటం, ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా అధికారాన్ని కాపాడుకోవడమే పనిగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కెవి. మస్తాన్, బడుగు వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు, జి.బాలనాగయ్య, ఉబ్బా వెంకటేశ్వర్లు, అంగలకుర్తి బ్రహ్మయ్య, అన్నవరపు శేషారావు, పారాబత్తిన శ్రీను, సిఐటియు జిల్లా నాయకుడు బంకా సుబ్బారావు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో నిరసన తెలుపుతున్న నాయకులు

ఒంగోలు సబర్బన్ : మణిపూర్‌లో ఆదివాసీలపై అమానవీయ మారణకాండను ఖండిస్తూ ముస్లిం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాత మార్కెట్ సెంటర్‌లోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్ ఆదివాసీల పైన జరుగుతున్న దాడులు దేశాన్ని కుదిపేస్తున్నాయన్నారు. అయినప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ జరిగే అన్నీ పరిణామాలకు ఆర్‌ఎస్‌ఎస్ నేతలే కారణమన్నారు. వారి అండదండలతోనే మెయితీలు 'కూకీ' తెగ మీదకు ఆకృత్యాలకు తెగబడుతున్నారన్నారు. ఆదివాసీ మహిళలను నగ్నంగా రోడ్డుమీదకు ఈడ్చి సామూహిక అత్యాచారం చేసిన ఉదంతాలు చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఇందుకు కారణం అక్కడ ఇంగర్‌నెట్ సేవలు నిలిపివేయడమేనని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో తిరిగి ఇంటర్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చిన తరువాతనే మణిపూర్‌లో జరిగిన రాక్షస వ్యవహారాలు ప్రపంచానికి తెలిసినట్లు తెలిపారు. ఇలాంటి దుర్మార్గాలను అరికట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ కరిముల్లా ఖాన్, ముస్లిం నాయకులు సయ్యద్ సర్దార్, హైకోర్టు అడ్వకేట్ షేక్ కరిముల్లా, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సయ్యద్ ఇర్ఫాన్, షేక్ కపిల్ బాషా, షేక్ ఖాజా, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ రఫి, షేక్ రావూఫ్, సర్దార్ ఖాన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బి.రఘురాం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, సిఐటియు జిల్లా నాయకులు తంబి శ్రీనివాసులు, శ్రీరాం శ్రీను, మహేష్, మిట్టా శ్రీనివాసరావు, సయ్యద్ సర్ఫాని, రహమాన్ ఖాన్, ఖాదర్ వలి, షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

ఒంగోలులో నిరసన తెలుపుతున్న నాయకులు

యర్రగొండపాలెం : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడం భారతదేశ పరువును దిగజార్చడమేనని ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ తెలిపారు. మణిపూర్ ఘటనను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగించడం, హత్యలు, ఇళ్ళను దగ్ధం చేయడం, ప్రజలను సజీవ దహనం చేయడం, మహిళలపై అత్యాచారాలకు మారణహోమానికి పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు, బహుజన ఐక్యవేదిక అధ్యక్షుడు కోటా డేవిడ్, ముస్లిం మైనార్టీ నాయకుడు సయ్యద్ జబివుల్లా, వికెసి పార్టీ నాయకులు తూమాటి అచ్చయ్య, బీసీ నాయకులు శ్రీరాములు, తూమాటి బ్రహ్మానాయుడు, మైనార్టీ నాయకులు షేక్ చోటు, షేక్ షరీఫ్, మెడబలిమి. చిన్న, అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న కొండారెడ్డి

వాన్‌పిక్ భూములపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి- కొత్తపట్నం

రాష్ట్ర ప్రభుత్వం వాన్ పిక్ భూముల పట్ల స్పష్టమైన వైఖరి ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరుతో మండల పరిధిలోని అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో వేలాది ఎకరాలు వాన్ పిక్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. వాన్‌పిక్ భూములు పట్ల ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు. లేదంటే రైతుల భూములు వారికే తిరిగి ఇవ్వాలన్నారు. లేకుంటే రైతులను సమావేశపరిచి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోమిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు

మోటార్లను పరిశీలిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఎన్ఎస్‌పి కాలువపై బూచేపల్లి పర్యటన

ప్రజాశక్తి-దర్శి

ప్రజలకు త్రాగునీరు అందించేందుకు సాగరు కాలువ ఉనుంచి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌కు నీటి పంపింగ్ చేసేందుకు విద్యుత్, జనరేటర్ అవసరాల కోసం రూ. 50 లక్షల నిధులు విడుదల చేసినట్లు జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. ఎన్ఎస్‌పి కాలువపై బూచేపల్లి వెంకాయమ్మ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా తాగునీటి పంపింగ్ కోసం ఏర్పాటు చేసిన మోటర్లు, జనరేట్లను, ఫిల్టర్ బెడ్లను ఆమె పరిశీలించారు. అనంతరం వెంకాయమ్మ మాట్లాడుతూ తాగునీటి విషయంలో రాజీపడకుండా అధికారులు ప్రజల అవసరాల కోసం నీటిని విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం తాగునీటి అవసరాల కోసం సాగర్ కాలువకు నీటిని వదిలిందదని త్వరగా సమ్మర్‌స్టోరేజి ట్యాంకులు నింపాలని డిఇ రంగారావుకు వెంకాయమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టరు ఎస్ఎం. బాష, కురిచేడు జడ్‌పిటిసి నుసుం నాగిరెడ్డి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కీసరి రాంభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రగిరి గురవారెడ్డి, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, ఎఎంసి మాజీ ఛైర్మన్ కెవి.రెడ్డి, మాజీ ఎంపిపిలు ఇత్తడి దేవదానం, వీరగంధం కోటయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

మద్దిశెట్టి వాసు కుమారుడు మద్దిశెట్టి అభినవ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక షిర్డిసాయిబాబా వృద్ధాశ్రయంలో వృద్ధులకు శుక్రవరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి రవీంద్ర, సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

సైకో పాలనలో అన్ని వర్గాలకు ఇబ్బందులే..

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- మద్దిపాడులోకి పాదయాత్ర
- ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-మద్దిపాడు

సైకో పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్ర సంతనూత లపాడు నియోజకవర్గ పరిధిలోని మద్దిపాడు మండలంలోని ఏడుగుండ్లపాడు వద్ద శుక్రవారం ప్రవేశించింది. ఈ సందర్భంగా ఏడుగుండ్లపాడు దళితులకు ఇళ్ల స్థలాలు లేక అవస్థలు పడుతున్నామని, ఒక్కో ఇంట్లో 5 కుటుంబాలు కాపురం ఉండాల్సి వస్తోందని, లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన లోకేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక ఎస్‌సి కాలనీల అభివద్ధిపై ప్రత్యేక దష్టి పెడతామని తెలిపారు. అర్హులందరికీ ఇళ్లస్థలాలతో పాటు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న నారా లోకేష్

నారా లోకేష్‌తో మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్

లోకేష్‌కు వర్జీనియా పొగాకు రైతుల వినతి

పొగాకు రైతులు గిట్టుబాటు ధర లేక నష్టాల్లో కూరుతున్నారని, పొగాకును ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో చేర్చి బీమా సదుపాయం కల్పించి ఆదుకోవాలని లోకేష్‌కు వర్జీనియా పొగాకు రైతులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్ల సైకోపాలనలో అన్ని వర్గాల రైతులు తీవ్ర నష్టాల్లో చిక్కుకున్నారన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఎన్‌టిఆర్ కందుకూరులో పొగాకు బోర్డు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పొగాకుకు రేటు లేకపోతే కిలోకి అదనంగా రూ.5 ఇచ్చి ఆదుకుంది చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పొగాకు కొనుగోళ్లలోకి ఎఫ్‌డిఐలు, పొగాకుపంటకు బీమా కల్పించే విషయమై కేంద్రంతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్, టిడిపి అధ్యక్షుడు మండవ జయంతాబాబు,ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం, బిసి సెల్ అధ్యక్షుడు సుద్దపల్లి అనిల్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్, మండవ రంగారావు, ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అబ్బూరి శేషగిరిరావు, మండవ వెంకట స్వామి, కొండూరి ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు మండవ శివనాందరావు, కాకార్ల విజయకుమార్ పాల్గొన్నారు.

మెడికల్ షాపుల యజమానుల సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు : రిటైల్ మెడికల్ షాపుల సమస్యలను పరిష్కరించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఒంగోలు రిటైల్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా, ఒంగోలు నగరంలోని సమస్యలు సంబంధించిన తొమ్మిది అంశాలపై కూడా అర్జీ ఇచ్చారు. లోకేష్ స్పందిస్తూ.. సమస్యలను పూర్తిగా అర్థం చేసుకొని.. సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి కొల్లా మధు, కంచర్ల వేంకటేశ్వర్లు, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి వేమూరి సుబ్బారావు పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ లోకేష్‌కు స్పందన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం చేపట్టిన సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్థానిక ఏ1 కన్వెన్షన్ ఎదురుగా ఉన్న క్యాంప్ సైట్ వద్ద జరిగిన కార్యక్రమంలో లోకేష్ తో సెల్ఫీ కోసం జనం బారులు తీరారు. సుమారుగా 1500 మందితో నారా లోకేష్ ఫొటోలు దిగారు. మహిళలు, యువతీ, యువకులు పోటీపడి నారా లోకేష్‌లో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. లోకేష్ అందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు.

వ్యవసాయ రంగ పరిరక్షణకు ఉద్యమించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి- సంతనూతలపాడు

పాలకుల విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోతున్నాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వర్గాలు వర్గ పోరాటాలు అనే అంశాన్ని కంకణాల బోధించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి 100 మంది కార్యకర్తలు తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తామని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడీ చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. మోడీ విధానాల వల్ల వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 64 కోట్ల మంది ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని తెలిపారు. దేశంలో మరే ఉపాధి అవకాశాలు లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి కునారిల్లుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రక్షణ కోసమే పనిచేస్తున్నామని చెబుతున్న రాష్ట్రంలోని పాలక, ప్రతిపక్ష పార్టీలు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ విధానాల గురించి ప్రశ్నించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. మతం మతోన్మాద ప్రమాదం అనే అంశంపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు బోధించారు. శిక్షణ తరగతులు ప్రారంభిసూచికగా సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ మరణించిన వారికి సంతాప తీర్మానాన్ని జిల్లా నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నాయకులు కెజి.మస్తాన్ ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.

మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

విత్తన దుకాణాల్లో తనిఖీ

గిద్దలూరు రూరల్ : గిద్దలూరు,ముండ్లపాడు గ్రామాల్లోని విత్తనాల దుకాణాల్లో కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ. వెంకటరమణ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భ:గా స్టాక్ రిజిస్టర్లు,బిల్‌పుస్తకాలు ,ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు తనిఖీ చేశారు. ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు లేని 1,06,198 విలువైన 196.6 కిలోల విత్తనాల అమ్మకాలు నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

గిద్దలూరు రూరల్ : గిద్దలూరు నగర పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ఆగస్టు 1న విధులు నిర్వహించకుండా పని బంద్ చేస్తున్నారు. ఈమేరకు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ కష్ణయ్యకు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఏళ్ల తరబడి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కానందున ఆగస్టు 1న పనిబంద్ చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బండా నర్సింహులు,మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నాగయ్య, మురళి పాపయ్య ,రవి పాల్గొన్నారు

రూ.20 వేల విరాళం అందజేత

దర్శి : ముండ్లమూరు మండలం చింతలపూడి గ్రామంలోని చర్చి నిర్మాణానికి రూ. 20 వేల విరాళాన్ని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అందజేశారు. శిద్దా రాఘవరావు ప్రతినిధి మందాడి సుబ్బారావు పాస్టరు కోటేష్, గ్రామ దాసరి అంజయ్యకు విరాళాన్ని గురువారం అందజేశారు.

గోశాలకు స్థల పరిశీలన

శింగరాయకొండ : పాత సింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న గోశాలకు శుక్రవరం స్థలాన్ని పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు ఆధ్వర్యంలో మెట్లు వైపు నుంచి వచ్చే దారిలో దాత కొత్తూరు శ్రీ రంగనాయకులు రూ.రెండు లక్షలతో గోశాలను నిర్మించేందుకు ముందుకొచ్చారు. అందులో భాగంగా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు యన్నబత్తిన వెంకటేశ్వరరావు, మట్టా సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి లక్ష్మీనరసింహచార్యులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులను కలిసిన మాదాసి

కొండపి : పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య కొండపిలోని కామేపల్లి రోడ్డులోనున్న వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబుతో పడుతున్న ఇబ్బందులు గురించి నాయకులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ స్థితిగతులు నాయకులతో చర్చించడం జరిగింది. పార్టీ నమ్ముకొని ఉన్నవారికి మంచి రోజులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్ర చౌదరి, వైస్ ఎంపిపి ఆర్.రాజు, నాయకులు బొక్కిసం సుబ్బారావు, దిశ మెంబర్ దుగ్గిరాల వెంకటేశ్వర్లు, రాయుడు, పాల్గొన్నారు.

జెవివి నాయకుల సమావేశం

శింగరాయకొండ : శింగరాయకొండ మండలం మూలగుంటపాడు లోని శ్రీ విద్యానికేతన్ శుక్రవారం జనవిజ్ఞాన వేదిక నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కోటపాటి నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథుతిగా జన విజ్ఞాన వేదిక నాయకులు ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి.హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక గురించి సభ్యులందరికీ వివరించారు. హెపటైటీస్ డే సందర్భంగా దాని గురించి బి.హరిబాబు వివరించారు. ఆగస్టు 12. 13 తేదీల్లో కనిగిరిలో నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభలకు భారీగా సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సునీల్‌రెడ్డి, ఎం.నరసింహారావు, టి.రామ్మూర్తి, జె.కేశవరాజు, ఆర్.అక్కయ్య, ప్రభాకర్‌రెడ్డి, నాగార్జున, ప్రతాప్‌రెడ్డి, శ్రీవిద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా పిడిఎస్ అమలు : జేసీ

పజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను సమర్ధవంతంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. జేసీ ఛాంబర్‌లో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు ప్రకాశం జిల్లా కూడా ప్రజా పంపిణీ సమర్ధవంతంగాను, పారదర్శకంగాను అమలు చేయడానికి నిరంతరం కషిచేస్తున్నామన్నారు. 10 ఎంఎల్ఎస్ పాయింట్లు నుంచి దుకాణాలకు రేషన్ షాపులకు సరుకులు చేరుస్తున్నామన్నారు. షాపులకు చేరిన సరుకులను 385 ఎండియు ఆపరేటర్లు ద్వారా వీధి వీధికి తిరిగి పంపిణీ చేస్తున్నామన్నారు. రేషన్ షాపుకు చేరిన సరుకుని నెల మొదటిలో ఒకసారి, నెల మధ్యలో ఒకసారి గ్రామ రెవెన్యూ అధికారులు తనిఖీ చేయిస్తురన్నారు. ఎన్ ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు రోజుకి 3 రేషన్ షాపులు చొప్పున తనిఖీలు చేస్తున్నారని, జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం ప్రకారం రేషన్ కార్డులకు నెలకు 93,946.32 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బియ్యం, చక్కెర. గోధుమ. పిండి ప్యాకెట్ కార్డుకు ఒకటిచొప్పున రు.16కు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత 6 నెలలలో అక్రమాలు చేస్తున్న 12 రేషన్ షాపులు, 21 అక్రమ రవాణా మరియు నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం తరలింపుపై 64 కేసులు నమోదు చేశామన్నారు. ఇదే కాలంలో 7 రైస్ మిల్లులపై దాడులు నిర్వహించి 12 కేసులు పెట్టి, 1943.46 క్వింటాలు బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు.కార్యక్రమంలో డిఎస్ఒ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

మంత్రి సురేష్‌కు వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) నేత డికెఎం రఫి, యూనియన్ నాయకులు, కార్మికులు మంత్రి డాక్టర్ సురేష్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డికెఎం. రఫి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కాస్ పరిధిలోని మున్సిపల్ కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ వేతనాలు చేయాలని కోరారు.ప్రస్తుత అవసరాలకు అను గుణంగా రూ. 26 వేలకు వేతనాలను పెంచాలన్నారు. పిఆర్‌సి, గ్రాడ్యూటీ, ఫిట్మెంట్‌ని అమలు చేయాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌తో చర్చించి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.సుబ్బరాయుడు, జి.హరి, షేక్ ఇమాంసా, అల్లూరయ్య, రమణ, జార్జి, నాగేంద్ర, కరిముల్లా, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి : బూచేపల్లి

ప్రజాశక్తి - కురిచేడు

ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని, జడ్‌పి పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. కురిచేడులోని తాగునీటి చెరువులను పరిశీలించారు. అనంతరం సాగర్ నీటి ద్వారా అట్లపల్లి చెరువును నింపే ప్రక్రియ, ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు తాగు నీరు అందించడానికి తక్షణమే జిల్లా పరిషత్ నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. మండలంలో శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించడానికి రైల్వే స్టేషన్‌కు వెళ్లే పోయే దారిలోనున్న పెద్ద చెరువును పరిశీలించారు. చెరువును మంచినీటి చెరువుగా మార్చటానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ రంగనాయకులు, ఎఇ నాయక్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వసంతరావు నాయక్, జడ్‌పిటిసి నుసుం వెంకటనాగిరెడ్డి, కురిచేడు సర్పంచి కేశనపల్లి కృష్ణయ్య, వైసిపి నాయకులు వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, వూట్ల వెంకటేశ్వర్లు, గోగులమూడి లింగారెడ్డి, నారు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

మాట్లాడుతున్న డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు

'విజయశ్రీ'లో హెపటైటీస్ వ్యాధిపై అవగాహన

పజాశక్తి- ఒంగోలు సబర్బన్

హెపటైటీస్ దినోత్సవం సందర్భంగా దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్‌లో హెపటైటీస్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజశ్రీ హాస్పిటల్ అధినేత డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి హెపటైటీస్ వ్యాధి లక్షణాలు, చికిత్స గురించి ప్రజలు అవగాహన కల్పించారు. హెపటైటీస్ వ్యాధి వలన దీర్ఘకాలిక వ్యాధులు, లివర్ కేన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. చికిత్స ద్వారా వ్యాధిని నయం చేయవచ్చునని తెలిపారు. హెపటైటీస్ బి వ్యాధినిరోధక టీకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయశ్రీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సురేష్, డాక్టర్ ఆమని, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విడుదల కానున్న 'ఒక్కరోజు - 48 అవర్స్'

వెండి తెర పై కొమరోలు యువకుడు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్, కొమరోలు

కొమరోలు మండలం సర్విరెడ్డి పల్లె గ్రామానికి ఉపాధ్యాయుడు బద్వేలు జనార్ధన్ రెడ్డి తనయుడు ఆదిత్య రెడ్డి హీరోగా నటించిన 'ఒక్కరోజు –48 అవర్స్' సినిమా గిద్దలూరులోని వెంకటేశ్వర థియేటరు, ఒంగోలు గోరంట్ల మల్టీ ప్లెక్సీలో శనివారం విడుదల కానుంది. ఈ సినిమా ఆంధ్ర, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో శనివారం విడుదల కానుంది. సినిమా నిడివి రెండు గంటల పాటు ఉంది. ఈ సినిమా టైం ట్రావెలింగ్ స్టోరీ అని, తన తండ్రి ప్రోత్సాహంతోనే తాను హీరో అయినట్లు ఆదిత్య తెలిపారు. మరో రెండు సినిమాల్లో తాను నటిస్తున్నట్లు తెలిపాడు. నటనపై ఉన్న ఆసక్తితో హీరో స్థాయికి చేరుకున్న అదిత్యకు గిద్దలూరు ప్రాంత ప్రజల నుంచిఆశీర్వాదాలు, శుభా కాంక్షలు వెల్లి విరుస్తున్నాయి.

హీరో ఆదిత్య

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

వన మహోత్సవంలో భాగంగా బాపట్ల మండలం వెదుళ్లపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కోన రఘుపతి, ఏఎస్పీ మహేష్ మొక్కలు నాటారు. జిల్లా అధికారులు ఒక్కొక్క మొక్కను వైద్యశాల ఆవరణలో నాటారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలోనూ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కుటుంబ సమేతంగా వచ్చి మొక్కలు నాటారు. తదుపరి కూరగాయల విత్తనాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరిత బాపట్ల జిల్లాగా మార్చడం కోసం డ్వామా ఆధ్వర్యంలో 2 లక్షల మొక్కలు ఒకేసారి జిల్లాలో నాటుతున్నామని కలెక్టరు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్ శ్రీధర్, డిఆర్ఓ కె లక్ష్మీశివజ్యోతి, బాపట్ల ఆర్‌డిఓ జి రవీందర్, డ్వామా పిడి వై శంకర్ నాయక్, డిఆర్‌డిఏ పీడీ బి అర్జున్‌రావు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటాలని తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు చెప్పారు.

సంతమాగులూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం 8 రకాల కూరగాయ విత్తనాల ప్యాకెట్లను డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడారు. మండలంలో ఐదు వేల మొక్కలకు పైగా నాటినట్లు ఏపీవో బాలకృష్ణ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై ఎలమంద, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎంపీడీవో జీ లక్ష్మీదేవి, తహశీల్దార్ టీ ప్రశాంతి, ఏపిఎం డి మస్తాన్‌రావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇల్లూరి లక్ష్మీశేషు, బాలసుందరి, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, ఎంపిటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నగరం: వనమహోత్సవంలో భాగంగా నగరం మండల కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని తహశీల్దార్ శుక్రవారం ప్రారంభించారు. ఒక మొక్కకు ప్రాణంపోస్తే జీవితకాలం మనకు ఉపయోగపడుతుందని అన్నారు. మొక్కలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఎంపిడిఓ చక్రపాణి ప్రసాద్ తెలిపారు. ఒక వృక్షాన్ని తొలగిస్తే దానికి బదులుగా 5 మొక్కలు నాటాలని ఎంఇఓ కె హరిబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు నల్లూరి శ్రీమన్నారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు, ఎన్ఆర్‌జిఇఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మేదరమెట్ల: మండలంలోని ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట, ఉపాధి హామీ కార్యాలయం ఎదుట చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏ కృష్ణ కుమారి, సూపర్‌వైజర్ కె ఇందిర, బివిసి లక్ష్మీనారాయణ, మండల విద్యాధికారి ఎల్ పున్నయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దంకి: గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మవరం హైస్కూల్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు. చందలూరి నారాయణరావు, లక్ష్మి కుమారి, వి శ్రీనివాసరావు, పార్థసారథి, మధు, బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: ఎంపిడిఒ ర్యాలయం ఆవరణలో జడ్పీటీసీ సభ్యురాలు భవనం శ్రీలక్ష్మి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజ్యలక్ష్మి

మొక్కలు నాటుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

మొక్కలు పంపిణీ చేశారు. ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సిసి) క్యాడెట్స్, నేషనల్ గ్రీన్ కోర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. **వేటపాలెం:** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా చల్లారెడ్డిపాలెం పంచాయితీ వివేకానంద కాలనీలో పంచాయతీ కార్యదర్శి కె శివలీల మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరావు సురేష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తోకలవానిపాలెం పంచాయతీ పరిధిలో ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ సెంటర్, ఎస్‌డబ్ల్యూఎఫ్ షెడ్ వద్ద మొక్కలను సర్పంచ్ టీ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ టీ కృష్ణమోహన్ మాట్లాడుతూ కలెక్టర్ గ్రీన్ బాపట్ల పేరుతో రెండు లక్షల మొక్కలను నాటాలని మొదలు పెట్టడంతో దానికి అనుగుణంగా తోకలవానిపాలెం పంచాయతీలో కూడా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మండల ఆఫీసర్ జానకిరామ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కె నవీన్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్, అంగన్‌వాడీ టీచర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

చీరాల: మొక్కల పెంపకం ద్వారానే పర్యావరణాన్ని సంరక్షించుకోవడం సాధ్యమవుతుందని, ఆ దిశగా పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని కమిషనర్ కె రామచంద్రారెడ్డి అన్నారు. గ్రీన్ బాపట్లలో భాగంగా పట్టణంలోని హయ్యర్పేట స్పెషల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ మొక్కలను నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శిరీష, ఉపాధ్యాయులు సీహెచ్ మాధవి, కె విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండలంలోని పర్చూరు, ఉప్పుటూరులో తహశీల్దార్ సంధ్యశ్రీ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, ఈఓఆర్డీ గౌస్ మహమ్మద్ అలీ, ఏపీఓ బుల్లయ్య, ఏటీఎం లాజర్, పర్చూరు సర్పంచ్ అంజమ్మ శ్రీనివాసరావు, ఉప్పుటూరు సర్పంచ్ తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్‌బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, తహశీల్దార్ నెహ్రూ బాబు అన్నారు. గ్రీన్ బాపట్ల జిల్లా కార్యక్రమంలో భాగంగా నిజాంపట్నం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వారి ఆధ్వర్యంలో మండల కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఏపీఓ శివ పార్వతి, ఏపీఎం కృపాసాగర్, ఈఓపీఆర్డీ సునీత, ఎంఈఓ-2 శేషు గోపాలం, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఎన్ఆర్ఈజీఎస్ - డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: మొక్కలు నాటడమే కాదు వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణ దినం సందర్భంగా రోటరీ ఆధ్వర్యంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రోటరీ సభ్యులు, వైద్యులు మొక్కలు నాటారు. ప్రతి ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు సభ్యులు మొక్కలను పర్యవేక్షిస్తుంటారని హాస్పటల్ సిబ్బంది బాధ్యతగా మొక్కలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, చెరుకూరి నాగేశ్వరరావు, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ భానుచందర్ నాయుడు, డాక్టర్ విష్ణుతేజ, డాక్టర్ వెంకటప్పరెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మరియు రోటరీ సభ్యులు రావి అంకమ్మ చౌదరి, జాస్తి సాంబశివరావు, తాటి నాగేశ్వరరావు చెరుకూరి అంజిబాబు, షేక్ ఖాజా హుస్సేన్, పెంట్యాల లక్ష్మీనారాయణ, మోటుపల్లి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వలపర్ల హైస్కూల్‌లో..

గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వలపర్ల జడ్పీ హైస్కూల్ ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మన్నం నిర్మల రూబెన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

చెరుకుపల్లి: వన మహోత్సవంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు. పలు గ్రామాలలోని ప్రధాన రహదారులు వెంబడి, డొంకల వెంబడి పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నిర్వహించే కార్యక్రమం నిర్వహించారు.

ఆరేపల్లి ఎంపీ యూపీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల చేత పాఠశాలలో ప్రత్యేకంగా మొక్కలు నాటారు.

పిసిపల్లి : ప్రపంచ ప్రకతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ, ఎంఇఒ, ఉపాధ్యాయులు ప్రతినిధులు, కె.శ్రీనివాసరెడ్డి, ఆర్.శ్రీనివాసులు. ఉపాధ్యాయులు ఎం.నరసింహం, నరేష్ పాల్గొన్నారు.

శింగరాయకొండ : ప్రపంచ ప్రకతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శింగరాయకొండ మండలం పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలో మల్లికార్జున్‌నగర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్రిబోయిన రాంబాబు ఆధ్వర్యంలో ఎంఇఒ శివన్నారాయణ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ చిన్నారులకు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రకతి పరిరక్షణ ప్రతి ఒక్కరి

ఆరేపల్లిలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బాధ్యత అని తెలియజేస్తూ మల్లికార్జున్ నగర్ గిరిజన కాలనీలో ఇంటింటికీ పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కోటపాటి నారాయణ, ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, రమణి, సిఆర్‌పి కూతల వంశీ, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు కూరగాయల విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-నిజాంపట్నం

పురుగు మందుల ద్వారా పెంచే కూరగాయలను మన ఆహారంలో తీసుకున్నట్లయితే అనారోగ్యం పాలవుతున్నామని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, తహశీల్దార్ నెహ్రూ బాబు సూచించారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు కూరగాయల విత్తనాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి పురుగు మందులను ఉపయోగించకుండా మన పెరట్లోనే కూరగాయలను పండించుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని డ్వాక్రా మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, ఏపీఎం కృపాసాగర్, ఈఓపీఆర్డీ సునీత, ఏపీఓ శివపార్వతి, సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సైడు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

సైడు కాలువలు లేక.. నీరు పోయే దారి లేక కోలలపూడి ఎస్సీ కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు త్వరలో తీరనున్నాయి. గ్రామ సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ చొరవతో బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారు. దీనితో శుక్రవారం కోలలపూడి ఎస్సీ కాలనీలో సర్పంచ్ సైడు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గత 40సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో సైడు కాలువలు లేక కాలనీ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో అయన స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయించారన్నారు. గ్రామానికి చెందిన సరిమెళ్ల వేణుబాబు ఆధ్వర్యంలో త్వరలో సైడు కాలువల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవి బాబు, పంచాయతీ కార్యదర్శి లక్షీశామ్యూల్, మాజీ సర్పంచ్ గాలి అర్జయ్య, సరిమల్ల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

యర్రగొండపాలెం : విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలని, ఒప్పంద కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జెఎసి ఆధ్వర్యాన మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 ఆగస్టు 31 మధ్య కాలంలో నియమితులైన ఉద్యోగులకు జిపిఎఫ్ సహా పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదానికి గురై మతి చెందిన ఎనర్జీ అసిస్టెంట్ల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన మన్నె రవీంద్ర

యర్రగొండపాలెం : మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును యర్రగొండపాలెంకు చెందిన టిడిపి సీనియర్ నేత డాక్టర్ మన్నె రవీంద్ర శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు, మన్నె రవీంద్ర నియోజకవర్గం పరిధిలోని పలు విషయాల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు షేక్ జిలాని, దోర్నాల మండల మాజీ అధ్యక్షుడు అంబటి వీరారెడ్డి, పెద్దారవీడు మండల మాజీ అధ్యక్షుడు వెన్నా వెంకటరెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛతే లక్ష్యం : మంత్రి

మార్కాపురం : స్వచ్ఛతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా మార్కాపురం మున్సిపాలిటీకి మంజూరైన 22 ఎలక్ట్రిక్ ఆటోలను మంత్రి సురేష్, ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి శుక్రవారం జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ఈ వాహనాలతో పట్టణంలోని చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు చేర్చనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పారిశుధ్యం మెరుగ్గా ఉండాలన్న ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకూ'

నాగులుప్పలపాడు : గ్రామాల్లోని సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు ,సర్పంచి దేవరకొండ జయమ్మ, రాష్ట్ర డైరెక్టర్లు పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయకుమార్, సొసైటీ చైర్మన్ ఉప్పుగుండూరి శ్రీనివాస ప్రసాదు, పెంట్యాల శ్రీనివాసరావు, ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, వైసిపి గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, సచివాలయ కన్వీనర్లు కొంజేటి వెంకటసురేష్ బాబు, రాజేష్ ,ప్రవీణ్ , తహశీల్దారు సుజన్, అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : మంత్రి

మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరుకునే వారిలో మొదటి వ్యక్తి అని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్‌ను మంత్రి డాక్టర్ సురేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధితో రాష్ట్ర అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మెప్మా ఎమ్‌డి విజయలక్ష్మి, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ షేక్ సుభానీ, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

'ఆహా' క్యాంటీన్ ప్రారంభం

మార్కాపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన 'ఆహా క్యాంటీన్'ను మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, సబ్ కలెక్టర్ సేతు మాధవన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, సయ్యద్ ఆబిదా మయూర్ ఖాశిం, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ షేక్ సుభాని, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసన్, మెప్మా ఎమ్‌డి విజయలక్ష్మి , పీడీ రవికుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దొడ్డా భాగ్యలక్ష్మి, ఎపిఎం ఎం.రమేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్కలు నాటిన కలెక్టర్ దంపతులు

మొక్కలు నాటుతున్న కలెక్టర్ దంపతులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగనన్న హరిత నగరాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక భాగ్యనగర్‌లోని పభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, కేంద్రీయ విద్యాలయ ప్రాంగణాలలో ఆయన భార్య, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయా కష్ణన్, సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలును హరిత నగరంగా మార్చడానికి లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఇప్పటికే చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 10 వేలకు పైగా మొక్కలను నాటినట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రకతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఒంగోలులో 500, దర్శిలో 1500 మొక్కలు నాకేలా ఆయా మున్సిపాలిటీల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టామున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో మొక్కలు నాటడానికి అనువైన సమయమని ఎవెన్యూ ప్లాంటేషన్‌లో ఈ కార్యక్రమాన్ని ముమ్మరం చేయబోతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వివిధ సంస్థల ప్రాంగణాలలో వీటిని నాటడంపై దష్టి పెట్టామన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు ఇందులో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కేవలం ఒంగోలు నగరాన్నే కాకుండా మొత్తం జిల్లాను హరిత ప్రకాశంగా మార్చేలా ప్రజల ఆలోచనా ధోరణి మారాలని ఆయన సూచించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆక్సిజన్ అందించాలన్నా, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుకోవాలన్నా మొక్కలు పెంచడంతోనే సాధ్యమన్నారు. ప్రతి ఇంటిలోనూ రెండు మొక్కలు నాటేలా ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె తెలిపారు. పచ్చని పరిసరాలతోనే మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. ఈ సంవత్సరం లక్ష మొక్కలు నాటాలని మున్సిపల్ కార్పొరేషన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కుటుంబ సభ్యులతోపాటు మున్సిపల్ అధికారులు, పాలిటెక్నిక్ కాలేజీ, కేంద్రీయ విద్యాలయ అధికారులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బాలినేని

ఒంగోలు సబర్బన్ : జగనన్న హరిత నగరాలు కార్యక్రమంలో భాగంగా స్థానిక గోపాలనగర్ ఇటుకల బట్టీ రోడ్డులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శుక్రవారం మొక్కలు నాటారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలని కోరారు. మొక్కలు పెంపకం ద్వారా వాయు కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, ఐదో డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి, కార్పొరేషన్ ఇంజినీర్ మాల్యాద్రి, వైసిపి నగర కన్వీనర్ కటారి శంకర్ పాల్గొన్నారు.

ఈదురుగాలులకు నేలకొరిగిన అరటిపంట

సుమారు 50 ఎకరాలకు పైగా పంట నష్టం

నేలకొరిగిన అరటి పంట

ప్రజాశక్తి-కంభం రూరల్

ఈదురు గాలులకు కంభం, బేస్తవారిపేట మండలాల్లోని పలు గ్రామాలలో అరటి పంట నేలకొరిగింది. రైతులకు తీవ్ర మైన నష్టం వాటిల్లింది. కంభం మండలంలోని కంభం, చిన్నకంభం, బేస్తవారిపేట మండలంలోని పేట, చింతలపాలెం గ్రామాల పరిధిలో సుమారు 300 ఎకరాలపైగా అరటి పంట వేశారు. తీరా పంట కోతకు వచ్చిన దశలో బలమైన ఈదురుగాలులు వీయడంతో చెట్లు నేలకొరిగాయి. రైతులు ఆరుగాలం శ్రమించి.. కంటికి రెప్పలా కాపాడుకున్న పంట నేలకొరగడంతో కన్నీరు మున్నీరవుతున్నారు. సుమారు 50 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లినట్లు హార్టికల్చర్ ఆఫీసర్ బి.శ్వేత తెలిపారు.

వచ్చే నెలలో పేదలకు ఇళ్ల పట్టాలు : బాలినేని

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలోని పేదలకు వచ్చేనెలలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని 43,44,45,46 డివిజన్లలో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సభలు నిర్వహించారు. ఆయా సభల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఇళ్ల పట్టాలు అందజేసి, ఇళు కూడా కట్టిస్తామని చెప్పారు. నగరంలో ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మంజూరైన రూ.339కోట్ల పథకానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఒంగోలు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, ముఖ్యమంత్రితో మాట్లాడి ఈపాటికే కొన్ని నిధులు తెచ్చామని, మరిన్ని నిధులు సాధించి నగర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నగర ప్రజల సమస్య పరిష్కారానికి త్వరలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జగనన్న సురక్ష పతకం ద్వారా ప్రజలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు వారి వద్దకే వచ్చి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, ఇంజినీర్ కె మాల్యాద్రి, డిఇ గణపతి, 43,44,45,46 డివిజన్ల కార్పొరేటర్లు కండె స్వాతి, గోపిరెడ్డి గోపాలరెడ్డి, వెన్నపూస కుమారి, గోపిరెడ్డి మస్తానమ్మ, వైసిపి నాయకులు కండె రమణా యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, కొప్పెర్ల విజయకుమార్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తాం

మంత్రి ఆదిమూలపు సురేష్

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

తాను పుట్టి పెరిగిన మార్కాపురం మున్సిపాలిటీ అభివద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చెప్పారు. స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సభ్యులతో శుక్రవారం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సురేష్ మార్కాపురం మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిలో తన పాత్ర ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. నూతన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని ఏ వార్డులో సమస్య ఉన్నా... దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అవుతుందన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా పనులు జరిగేలా మంత్రి డాక్టర్ సురేష్ సహకరించినట్లు చెప్పారు. పట్టణానికి సాగర్ నీటిని సరఫరా చేసేందుకు రెండవ పైపులైన్ నిర్మాణానికి రూ. 22.40 కోట్లు, పట్టణంలో షాధీఖానా నిర్మాణానికి రూ. 2 కోట్లు, రాయవరం వద్ద రూ. 450 కోట్లతో నిర్మించే ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మంత్రి సురేష్ కృషి చేసినట్లు చెప్పారు. అనంతరం మంత్రి డాక్టర్ సురేష్ కౌన్సిలర్ల ద్వారా వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. అనంతరం మంత్రి డాక్టర్ సురేష్‌ను కౌన్సిల్ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, సయ్యద్ ఆబిదా మయూర్ ఖాశిం, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ షేక్ సుభాని, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసన్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.